తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
14 ఆగష్టు 2025
పేజీలు : 8

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు

**విద్యానగర్ సాయిబాబా గుడి కాలనీలో జరుగుతున్న పనులు పరిశీలించిన కలెక్టర్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి)** బుధవారం కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ బి చందర్ మరియు మున్సిపల్ కమిషనర్,జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్, తహసీల్దార్ ఇతర అధికారులతో కలిసి విద్యానగర్ కాలనీలోని సాయిబాబా గుడి వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలో డ్రైనేజీలు బ్లాక్ అయి మురుగునీరు రోడ్ల మీదికి, ఇండ్లలోకి రాకుండా ముందస్తుగా అన్ని డ్రైనేజీలను శుభ్రం చేయాలని, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, తడి మరియు పొడి చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రతిరోజు వాహనాల ద్వారా చెత్తను సేకరించి డిస్పోజల్



చేయాలని, పట్టణంలో ఎక్కడ వర్షం నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ చేయాలని, భారీ వర్షం సంభవించినప్పుడు పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రాకుండా ముందస్తుగా ప్రచారం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు పనిముట్లను అందజేసి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పనిచేసే కార్మికులకు రైన్ కోట్స్ మరియు అత్యవసరమైన ఇతర సామాగ్రి అందజేయుటకు వెంటనే ప్రపోజల్స్ పంపించవలసిందిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 24/7అందుబాటులో..వివిధ శాఖల అధికారులు
- కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495

10

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.. అదనపు కలెక్టర్ అరుణశ్రీ..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీతో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవం లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు పచ్చదనం ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుతో భవిష్యత్ తరాలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరంలో పచ్చని ప్రదేశాలను విస్తరించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

## సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని సహించేది లేదు..



10లో

## కరీంనగర్ లో ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

**ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్న యువత**




వార్తా మెయిన్ పేజీలో

## లింగాల శివారులోని ప్రభుత్వ భూమిని ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలి

**మంథని ఆర్డిఓ కు వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్ శ్రీధర్ రావు**

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా జిల్లా కమాన్ పూర్ మండలం లింగాల రెవెన్యూ శివారులోని 84 ఏ/1, 84 ఏ/2 సర్వే నెంబర్లలో మొత్తం 7 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమి రొంపికుంట – ఎఫ్ సిఐ ప్రధాన రహదారి పక్కనే ఉందని.. ఈ ప్రభుత్వ భూమిని లింగాల నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని కోరుతూ నాగారం మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు బుధవారం మంథని ఆర్డీవో సురేష్ కు వినతి పత్రం సమర్పించారు.

## భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

10లో



## భారతీయ కిసాన్ సంగ్ సదా శివనగర్ మండల శిక్షణ తరగతులు

**సదాశివ నగర్ ఆగస్టు 13 (జనంసాక్షి)** భారతీయ కిసాన్ సంగ్ సదాశివనగర్ మండల శిక్షణ తరగతులు అనగా 13. 8.25 రోజున కుప్రియల్ బాణాల రెడ్డి ఫంక్షన్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలు అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొనడం జరిగింది. 120 మంది మండలం గ్రామాల సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి సభా అధ్యక్షత మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి నిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి ,రాష్ట్ర విద్యుత్ ప్రముఖ శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి శంకర్రావు ,మరియు మండల కార్యదర్శి మార నారాయణరెడ్డి ,జోనల్ అధ్యక్షుడు లొంక వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అంగారక సంకష్టహర చతుర్థి



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 13 (జనంసాక్షి) : పట్టణములోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేక, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండే శ్రావణమాసం కావడంతో గణపతి స్వామికి ఫల పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో శ్రీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం మహిళలు అధిక సంఖ్యలో గణపతి వ్రతం పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.... ఈ వ్రతంలో ఎవరైతే పాల్గొంటారో లేదా చూస్తారో లేదా పూజను చెవులారా వింటారో వారికి ఆ గణపతి అన్ని వరాలను ప్రసాదిస్తాడని, గణపతి అనుగ్రహం, కరుణ కటాక్షాలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పీఆర్‌పీ చెల్లింపులో జాప్యం చేస్తున్న యాజమాన్యం
### ఆర్జీ-2 డివిజన్‌లో అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 13 (జనంసాక్షి) : సింగరేణి అధికారుల వేతనాల్లో భాగమైన పీఆర్‌పీ చెల్లింపులో జరుగుతున్న అసాధారణ జాప్యాము, ఉద్యోగుల మాదిరి అధికారులకు ఫ్రీ ఎలక్ట్రిసిటీ చార్జెస్, ఐఐటీ/ఐఐఎం ఫీజ్ రింబర్స్మెంట్ వర్తింప చేయాలని నిరసన్య వ్యక్తం చేశారు. అలాగే అధికారుల దీర్ఘకాలిక పదోన్నతులు, ఇతర న్యాయపరమైన సమస్యల పరిష్కారములో జరుగుతున్న జాప్యాన్ని, నిరసిస్తూ, సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన నిరసన పిలుపు మేరకు రామగుండం ఏరియా-2 జీఎం కార్యాలయం, జీడీకె. ఓసీపీ-3, వీకేపీ గని, డిపార్ట్మెంట్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని బ్లాక్ బ్యాడ్జ్ ధరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యల పరిష్కరించాలని అధికారులు యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ఆర్జీ-2 అధ్యక్షుడు ఎం. రాముడు, కార్యదర్శి సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులు పాల నరేష్, జనార్దన్, సుగుణాకర్, రామకృష్ణ, పీకల వెంకట్రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు



వీణవంక ఆగస్టు 13 (జనం సాక్షి) వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగాబేడ బుడిగ జంగాల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డిపల్లి గ్రామంలో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో గల పోచమ్మ దేవతకు బోనాలు చెల్లించి, గ్రామంలోని ప్రజలందరూ పాడి,పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు ఉండాలని కోరుకుంటూ బుధవారం రోజున అమ్మవారికి పోచమ్మ బోనాల మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామయువతి, యువకులు,శివసత్తులు పెద్ద ఎత్తున పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో కులసంఘం పెద్దలు గంధం లక్ష్మణ్ ,నీరుగొండ కోటయ్య,మిర్యాల మహేష్,కిన్నెర మల్లేష్,బోడపుర్తి శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 13 (జనంసాక్షి) : మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఆర్జీ-2 జీఎం కార్యాలయ ఆవరణలో జీఎం, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. బుధవారం జీఎం బండి వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత శాఖ కార్యదర్శి, సామాజిక న్యాయం, సాధికారత శాఖ, మాదకద్రవ్య దుర్వినియోగం, దుష్ప్రభావాల గురించి సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్‌ను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రధాన ప్రచారం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి 13 రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించాలని అభ్యర్థించబడిందన్నారు. ఇది మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగప డుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు సంకల్పబద్ధతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అలాగే మన ఇంటిలోని పిల్లలు ఎలాంటి చెడు అలవాటులకు ఆకర్షించబడకుండా గమనించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం(ప) పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (సివిల్) ధనుంజయ, ఎస్ఈ (పర్చేజ్) పండరీనాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైఎస్ఇ వినయ్ సాగర్, ఇఇ (సివిల్) ప్రతాపగిరి రాజు, డివైపిఎంలు నల్లివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, జీఎం ఆఫీసు పిట్ సెక్రెటరీ సీహెచ్. మహేందర్, జీఎం ఆఫీసు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాలను పూర్తి పని గంటలు వినియోగించాలి
### ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య
### ఓసీపీ-3 మల్టీ డిపార్టుమెంట్ సమావేశం



యైటింక్లయిన్ కాలని ఆగస్టు 13 (జనంసాక్షి) : సింగరేణి ఓసీపీ-3 ప్రాజెక్టులోని భారీ యంత్రాలను పూర్తి పని గంటలు వినియోగించాలని ఆర్జీ-2 ఏరియా జీఎం బండి .వెంకటయ్య ఉద్యోగులకు సూచించారు. సంస్థ సీఅండ్ ఎండీ ఎన్.బలరాం ఆదేశాల ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో, కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు బుధవారం ఓసిపి-3 కృషి భవన్, షావల్ అండ్ డ్రిల్ సెక్షన్ మరియు బేస్ వర్క్‌షాప్ ఉద్యోగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జీఎం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. భారీ యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగిస్తూ, సింగరేణి సంస్థ పోటీ ప్రపంచంలో నిలబడలంటే నాణ్యమైన బొగ్గు ను వినియోగదారులకు అందించాలన్నారు. ఈ సమావేశములో 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, పీఓ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, గని మేనేజర్ భారత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, బేస్ వర్క్‌షాప్ ఇంచార్జ్ రాజశేఖర్, షావల్ ఇంచార్జ్ జనార్దన్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, అజీజ్, ఫిట్ సెక్రెటరీ మహేందర్ ఓసిపి-3 గని అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా.



మెట్‌పల్లి, ఆగస్టు 13( జనం సాక్షి)ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. 4 రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్లొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# పేదలకు అండగా తపాలా ప్రమాద బీమా




వీణవంక ఆగస్టు13 (జనం సాక్షి) వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీహస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఇటీవల చల్లూరు పోస్ట్ ఆఫీస్ లో బజాజ్ కంపెనీకి చెందిన ప్రమాద భీమా సంవత్సరానికి 557 బీమా పాలసీ తీసుకోవడం తో,ప్రమాద బీమా కింద అతని కుటుంబానికి 10 లక్షలు ప్రమాదం భీమ మంజూరు కావడం జరిగింది. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు తపాలా శాఖ సిబ్బంది చల్లూరు గ్రామంలో కుటుంబానికి అందించారు.తపాల శాఖ అధికారులు మాట్లాడుతూ ఈనెల 31 తారీకు వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతి పోస్ట్ ఆఫీస్ లో ఈ ప్రమాద బీమా పాలసీ చేసుకోవచ్చని జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు.పోస్ట్ ఆఫీస్ లో ఉన్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని అర్హత కలిగిన18 నుండి 65 సంవత్సరాలమధ్య ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు .ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్, ఎనగంటి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్,బీపీయం నికిత, పోస్టల్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13,(జనంసాక్షి)** :ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రెడ్డి మిత్ర మండలి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించి విద్యార్థులకు బహుమతులు అందించారు. పదవ తరగతి 2024-2025 లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులు డి. అక్షయకు 3 వేల రూపాయాలు, ఒ. హిమబిందుకు 2 వేల రూపాయల నగదు బహుమతిని అందించారు. అదేవిధంగా గత సంవత్సరం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరి, స్పోకేన్ ఇంగ్లీష్ పుస్తకాలను బహుకరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బ్యాగ్‌లను అందించారు. విద్యార్థులు చదువులో రాణించాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత ఫలితాలు సాధించాలని రెడ్డి మిత్ర మండలి సభ్యులు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రెడ్డి మిత్ర మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. చంద్రశేఖర్, రెడ్డి మిత్ర మండలి నారాయణపూర్ అధ్యక్షులు మోతె మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మ మల్లారెడ్డి, ప్రతినిధులు మోతె దేవిరెడ్డి, మోతె మధుసూధన్ రెడ్డి, నిమ్మ బాలచంద్రారెడ్డి, నిమ్మ బుచ్చిరెడ్డి, వంగల దేవారెడ్డి, గోగూరి అంజిరెడ్డి, గోగూరి శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మ కిష్టారెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘ సేవలు అందించాం



**మంథని, (జనంసాక్షి)** : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అనేక సేవలు అందించామని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు తెలిపారు. తమకు అన్ని వేళల సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ హయాంలో ఏడు కోట్ల 85 లక్షలు పంట రుణాలు మంజూరు చేశామని, ఐదు కోట్ల 90 లక్షలు దీర్ఘకాలిక రుణాల మంజూరు చేశామని తెలిపారు. 1,56,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేయడంతో పాటు తద్వారా సన్న వడ్లకు ఐదు కోట్ల 96 లక్షల బోనస్ రైతులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. 738 మంది రైతులకు నాలుగు కోట్ల 86 లక్షల రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ వానాకాలం సీజన్ లో ఎరువుల కొరత లేకుండా ఇప్పటివరకు ఐదు వేల బస్తాలు రైతులకు అందించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సహకార సంఘ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, సీఈఓ తిమ్మరాజు సంతోష్ కుమార్, డైరెక్టర్ గుండేటి శ్రీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీసు తెరిచే సమయం ఎప్పుడు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి)**ప్రభుత్వ కార్యాలయాలు తెరిచే సమయం ఎప్పుడు ఉదయం 10.24 ఆవుతున్న వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయం తలుపులు తెరుచుకోలేదు.ప్రజలకు బాధ్యతాయుతంగా ఉంటు తమా విదులు నిర్వహించాల్సిన ఉద్యోగులు సరైన సమయానికి ఆఫీసుకు రాకపోవడం10.45 నిమిషాలైనా ఏ ఒక్కరు రాకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.ప్రతిరోజు ఇది తంతు కొనసాగుతుందా..? విద్యార్థులు,రైతులు తహసిల్దార్ కార్యాలయానికి ఏదో ఒక పని మీద వచ్చే ప్రజలకు నిరీక్షణ తప్పడం లేదు.తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించే పై స్థాయి నుండి కింది స్థాయి వరకు ఏ ఒక్క ఉద్యోగి ఆఫీస్ సమయానికి రాకపోవడంతో కార్యాలయం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు .ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు న్యాయం చేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## వచ్చే నెల 3 తేదీ చలో హైదరాబాద్



**ముస్తాబాద్ ఆగస్టు 13 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావే శంలో మాట్లాడుతున్న వికలాంగుల జిల్లా కన్వీనర్ గుండెల దేవరములు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో అన్ని రకాల ఆసరా పింఛన్ పెంపు కొరకు భారీ బహిరంగ సభ వచ్చే నెల 3 ,తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 30 సంవత్సరాల పోరాటం విజయవంతం అయిన సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పూర్తి అయినందుకు మనందరం మందకృష్ణ మాదిగకు రుణపడి ఉన్నాం, కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, పుట్ట రవి మాదిగ జిల్లా ఇన్చార్జి సడిమెల శోభారాణి, జిల్లా నాయకులు కానాపురం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు భవ్య, ముస్తాబాద్ ఎమ్మార్పీఎస్మండలఅధ్యక్షులు కోమ్మేట రాజు, చుంచు మల్లన్న, పాల్గొన్నారు

## ఓటు చోరీపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

## కాంగ్రెస్ సీనియర్ నేత బెజ్జారపు శ్రీనివాస్



**మెట్ పల్లి, ఆగస్టు 13,(జనం సాక్షి)**రాహుల్ గాంధీ ప్రదర్శించిన ఓటు చోరీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ దేశ ప్రజాస్వామ్యానికి ఒక గంభీర హెచ్చరిక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి దోషులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ మొన్న ప్రజాసమక్షం చేసిన ప్రజెంటే షన్‌లో, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఓటు మోసాలు, నకిలీ ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వివర ణాత్మక సాక్ష్యాలు ఉన్నాయని బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. ఇది కేవలం ఒక రాజకీయ ఆరోపణ కాదు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన నేరానికి సంబంధించిన సాక్ష్యం అని ఆయన అన్నారు.ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కోల్పోతే ప్రజాస్వామ్యం కూలిపోతుందని హెచ్చరిస్తూ, సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్‌లు కలసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పౌర సమాజం, మీడియా కలిసి పని చేయాలని శ్రీనివాస్ కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల సంబరాలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13,(జనంసాక్షి)** :ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో 38 మంజూరు కాగా 32 ఇండ్లు స్లాబ్ లెవెల్‌కు రాగా కొంతమంది లబ్దిదారులు కొత్త ఇండ్లకు మంచి రోజుగా భావించి కడపలను అమర్చుకున్నారని అన్నారు. ఎంతో సంతోషంతో లబ్దిదారులు సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, నాయకులు నల్ల పర్శరాములు, దొమ్మాటి రాజు, డాక్టర్ శ్రీధర్, అవధూత మహేష్, దామోదర్ కిషన్, ఎల్లారెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13,(జనంసాక్షి)** :ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగారం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికహారాన్ని తీసుకోవాలని, తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. పాలిచ్చే తల్లులకు ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ గణేష్, ఎఎల్ఎమ్ఎస్‌సి కమీటి తల్లులు, గర్భిణీ స్త్రీలు సంగీత, రేఖ పాల్గొన్నారు.



## ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) : వేములవాడలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో బుధవారం ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ హాజరై పిల్లలకు శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతమును మరియు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల విశిష్టతను పిల్లలకు వివరించారు. పాఠశాలలోని విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషములలో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ



గంభీరావుపేట ఆగస్టు 13 (జనంసాక్షి): గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు "నషా ముక్తభారత్ అభియాన్" కార్యక్రమంలో తెలంగాణలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ మరియు స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. విజయలక్ష్మి , అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా ఒక వేళ వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు మండల కేంద్ర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్. రమాకాంత్ ,మాట్లాడుతూ డ్రగ్స్‌ని వాడకం, అమ్మడం,కొనడం, నేరమని ఉన్నతమైన ఆదర్శాలతో నేటి యువత దేశ భవిష్యత్తును ఉన్నతమైన ఆదర్శలతో నేటి యువత దేశ భవిష్యత్తును నిర్దేశించేలా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. ప్రభాకర్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి,డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఉపాధి హామీ డబ్బులు వెంటనే చెల్లించాలి



గంభీరావుపేట ఆగస్టు 13 (జనంసాక్షి): గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేసి మూడు నెలలు అవుతున్న కూలీలకు డబ్బులు చెల్లించలే దంటూ, మాజీ వార్డ్ నెంబర్ బండ రమేష్ ఏపీవో ఫిర్యాదు చేశాడు, బండ రమేష్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలు పనిచేసుకుంటూ వచ్చిన కూలి డబ్బుల మీదనే ఆధారపడి కుటుంబాలు ఉన్నాయి, కానీ మూడు నెలలుగా పనిచేసిన కూలి డబ్బులు రాలేదంటూ తినడానికి తిండి లేక డబ్బులు రాక, ఇబ్బంది పడుతున్నారని కూలీలు వెంటనే పనిచేసిన డబ్బులు విడుదల చేయాలని, ఏపీఓ అరుణ కు ఫిర్యాదు చేశారు, డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని ఏపీ ఓ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు శివంది మల్లయ్య, రేసుపల్లి నరసింహులు, స్వామి రాజయ్య రాములు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రేషన్ కార్డుల పంపిణీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ ఆగస్టు 13 (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మరియు సుమారు (3,24,000) విలువగల సీఎంఆర్ఎఫ్ (10)చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి మాటాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ%శీ%ది అన్నారు రేషన్ కార్డు అనేది కేవలం కార్డు మాత్రమే కాదు పేద మధ్యతరగతి బిడ్డల భావోద్వేగం అన్నారు.లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారు ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది,అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారు మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారు ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే కొందరికి కడుపు రగులుతుంది అన్నారు. అయినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి నిరంతరం శ్రమిస్తూనే ఉంపది సంవత్సరాల కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మండల ఉపాధ్యక్షుడు తాడేపు కొమురయ్య, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు ధీటి నర్సింలు, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, తోట ధర్మేందర్, ఈరంటి శ్రీనివాస్, మెరుగు కిరణ్ కుమార్, కేసుగాని సంతోష్,కేసుగాని వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పోతుగల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టుంది అన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి కి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఏళ్ల బాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి-నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మండల ఉపాధ్యక్షుడు తాడేపు కొముంయ్య, మండల మహిళా అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు ధీటి నర్సింలు, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, తోట ధర్మేందర్, ఈరంవేణి శ్రీనివాస్, మెరుగు కిరణ్ కుమార్, కేసుగాని సంతోష్,కేసుగాని వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పోతుగల్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ

- సింగరేణి పరిరక్షణకు దీర్ఘకాలిక ఆందోళనలు
- బి.ఎం.ఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి



గోదావరిఖని, (జనంసాక్షి) : సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. బి.ఎం.ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కొత్త కాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని సింగరేణి పరిశ్రమ సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారముగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేసినారు, మైన్స్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ 2015 ప్రకారము వేలంపాట ద్వారా నూతన బొగ్గు గనులను పొందుటకు రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు, సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు వెంటనే సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు, కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. బహిరంగ సభలో మండల రమాకాంత్, పులి రాజారెడ్డి,యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, పొన్నమనేని వేణుగోపాలరావు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్, ఆకుల హరీష్, కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, వడ్డేపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, రౌతు రమేష్, పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పోరండ్ల వెంకటేశం, సల్వాజ్ మనోహర్రావు, నిరంజన్, కే రమేష్, వేణు కుమ్మరి నాగేష్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి



ముత్తారం ఆగస్టు 13(జనంసాక్షి) : ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శత్రాజ్ పల్లె గ్రామానికి చెందిన భీమిని గట్టయ్య-శ్యామల దంపతుల కుమారుడు అభిలాష్-పూజిత వివాహ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించారు.ఆయన వెంట కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బచ్చం రావు, బొమ్మిడి మల్లేష్ తోపాటు ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



ముత్తారం ఆగస్టు 13 (జనంసాక్షి): ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు పాఠశాలకు బుధవారం రోజున బీరువాను అందజేశారు.ఈసందర్భంగా హెచ్ఎం ఇరుగురాళ్ల ఓదెలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు. అందరూ కలిసి పాఠశాలకు మరెన్నో సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చిగురు స్రవంతి,ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, శంకర్,నర్సిహా రెడ్డి, సతీష్ కుమార్,విజయ్ కుమార్,సునీత,ఉష రాణి, రూబీనా,రజిత,రమేష్,పూర్వ విద్యార్థులు సముద్రాల మహేందర్,జంగపెల్లి శ్రీనివాస్,సతీష్,పొన్నం సుధాకర్, నగేష్ తోపాటు పాల్గొన్నారు.

## కార్మిక నేత బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గంలో కార్మిక నేతగా వారి హక్కుల సాధన కోసం కృషి చేసిన హమాలి సంఘం మంథని డివిజన్ వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు స్వర్గీయ బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటుకు మంథని హమాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు.. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని హమాలీ సంఘం కార్యాలయం ముందు భాగంలో స్వర్గీయ బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటు కోసం హమాలీ సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతల అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో వివిధ రంగాలోని కార్మికులు, హమాలీల హక్కుల కోసం బాసాని రాజయ్య పోరాడటం తోపాటు వారిని ఏకం చేసి గ్రామ గ్రామాన హమాలీ సంఘాలను నెలకొల్పి చట్టబద్ధంగా వారికి రిజిస్ట్రేషన్ చేసి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. రాజయ్య జీవితకాలం కార్మిక వర్గాల పక్షపాతిగా బతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మల్లేష్, బుక్క పుల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కొడుదుల వెంకన్న, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి , కొండేల మారుతి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సీపీఎం నేత బూడిద గణేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకుల కిరణ్, శ్రీపతి బానయ్య, మంథని సత్యం, బాసాని రమేష్, చింతల గోవింద్ లు పాల్గొన్నారు.

## మంథనిలో హర్గర్ తిరంగా ర్యాలీ




**మంథని, (జనంసాక్షి) :** బిజెపి పార్టీ కేంద్ర, రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, కొండపాక సత్య ప్రకాష్ పాల్గొన్నారు. ,"ఆజాధికా అమృత్ మహోత్సవ్"లో భాగంగా మంథని పురవీధుల గుండా సాగిన ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ లో భారీ ఎత్తున వివిధ పాఠశాలలకు సంబంది ,చిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మంథని పురవాసులు వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటి పైన మువ్వన్నెల త్రివర్ణ పతాకం ఎగరాలి ప్రతి మనిషి గుండెల్లో దేశభక్తి పొంగిపొర్లాలి అంటూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలి అంటూ పిలుపునివ్వడం జరిగిందని దానికి మనందరం కట్టుబడి ప్రయత్నం చేయాలని, దేశ ప్రయోజనాల కోసం పార్టీలు పక్కన పెట్టి అందరం ఏకధాటిపైకి వచ్చి ఒకే మాటగా ముందుకు సాగాలని పిలుపునిస్తూ ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సత్తా ప్రపంచాన్ని నివ్వరపరిచిందని దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించే భారత సైన్యానికి ప్రతి భారతీయుడు వెన్నుదన్నుగా ఉండాలని. ఈనాటి బాలలే రేపటి పౌరులు ఆ పౌరులే రేపటి ఈ దేశ బలమైన దేశభక్తి కలిగిన పునాదిరాళ్లుగా మారాలని... బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తి , పోరాటపటిమ ,బలమైన ఆశయాలు నెరవేర్చుకునే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని విద్యాసంస్థలకు వినమ్ర సూచన చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించిన విద్యాసంస్థలకు మంథని పట్టణ వాసులకు వివిధ పార్టీల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, ప్రముఖ జర్నలిస్ట్ రాజమౌళి గౌడ్, సీనియర్ నాయకులు చిలువేరి సతీష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్ పట్టణ కార్యదర్శి వేల్పుల సత్యం నాయకులు ఈసంపల్లి కొమరయ్య, మండల నాయకులు బూడిద విష్ణు, బొల్లంపల్లి లక్ష్మణ్, తోటపల్లి మహేష్, సదానందం పాల్గొనడం జరిగింది.

## పరిశుభ్రతకు ప్రధాన ప్రాధాన్యత

### 10వ వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్న పెంటరి రాజు



మంథని, (జనంసాక్షి) : ఈ మధ్యకాలంలో వర్షాలు అధికంగా కొనడంతో డ్రైనేజీలు శుభ్రపరచడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు మంథని పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటరి రాజు తెలిపారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు లు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం అలాగే దోమల బెడద లేకుండా బ్లీచింగ్ పౌడర్ మున్సిపల్ సిబ్బందితో చల్లించినట్లు రాజు పేర్కొన్నారు. వర్షాలు అధికంగా ఉన్న మూలంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు పట్టణ ప్రజలు వివరించారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్, కవుటం సాయి పాల్గొన్నారు.

## నర్సరీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**మంథని, (జనంసాక్షి) :** ఆర్జీ - 3 ఏరియాలోని సెంటినరి కాలనీలో రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తున్న నర్సరీ కార్మికుల సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ మద్దతు తెలియజేసి ప్రిన్సిపుల్ ఎంప్లాయ్ గా సింగరేణి యజమాన్యం పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని సర్క్యులర్ ప్రకారం సిఎంపిఎఫ్ బ్యాంకు జీతం జీవో ప్రకారం వేతనం అమలు చెయ్యాలని సింగరేణి అధికారులను ఆర్జీ 3 సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ డిమాండ్ చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన ఘనత



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అరుదైన ఘనత లభించింది. ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్ ఏఐ టెక్నాలజీ లో... భారత దేశంలో మోస్ట్ ప్రభావితం చేసే 100 మంది వ్యక్తుల్లో టాప్ 7 వ స్థానంలో మంత్రి శ్రీధర్ బాబు చోటు దక్కించు కున్నారు. దీంతో మంథని నియోజకవర్గంలోని కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా హనుమాన్ దేవాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 13(జనంసాక్షి) :** మండలంలోని కందునూ రి పల్లి లో గల హనుమాన్ దేవాలయంలో మూడవ వార్షికోత్సవ వేడుకలను మాజీ సర్పంచ్,పన్నాల తిరుపతి స్వరూప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మండల రైతు సెల్ అధ్యక్షులుపన్నాల రామన్న ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల మొండయ్య హాజరు కాగా, మొండయ్యను, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణను ఘనంగా శాలువాతో సత్కరించారు. గ్రామానికి చెందిన అన్ని వర్గాల మహిళలు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టి ఎల్ ఎం మేలాను సందర్శించిన జిల్లా విద్యాధికారి డి మాధవి



**సుల్తానాబాద్,ఆగస్టు 13(జనంసాక్షి) :** మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (బోధన అభ్యసన సామాగ్రి) జడ్పీ హెచ్ఎస్ గర్రెపల్లి పాఠశాలలో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి డి. మాధవి సందర్శించి, ఉపాధ్యాయులు తయారుచేసిన వివిధ రకాల బోధన సామాగ్రిని తిలకించి,వారిని అభినందించారు. సాధ్యమైన ఎతవరకు బోధనాభ్యాసన సామాగ్రిని మల్టీ గ్రేడ్ గా ఉండేటట్లు తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి ఎం షేక్ సందర్శించి , ఈ బోధనాభ్యాస సామాగ్రిని ఉద్దేశించి, విద్యార్థులందరికీ అర్థవంతంగా సులువుగా అందుతుందని, రాష్ట్ర విద్యా వ్యవస్థలో పెద్దపెల్లి జిల్లా ను ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. మండల స్థాయి మేళా నుండి ఎంపికైన 10 బోధనా అభ్యసన సామాగ్రి లు జిల్లా స్థాయి మేళాలో పాల్గొంటారని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి .దివాకర్ వి. కవిత,ఎస్. రత్నాకర్ రెడ్డి డిఆర్పిలు ప్రభాకర్ రెడ్డి,వి.రాజమల్లు,బి.శివ లీల ,ఎమ్మార్పీలు,సిఆర్పీలు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇలియాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) :** నూతన వధూవరులను ఆశీర్వదించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ కామారెడ్డి పట్టణంలోని పలు వివాహాది శుభ కార్యాలలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, దేవరాజ గౌడ్ , గోనె శీను, గొడుగుల శ్రీనివాస్ ,రాజా గౌడ్, శ్రీధర్ గౌడ్, గంప ప్రసాద్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### రాబోయే నాలుగు రోజులు

## ఉండాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సదాశివ నగర్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** రాబోయే నాలుగు రోజులు వర్షాలు నేపథ్యంలో గౌరవ ప్రత్యేక అధికారి శ్రీ సతీష్ యాదవ్ మండల స్థాయి అధికారులు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. గ్రామపంచాయతీ మైక్ ద్వారా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేయాలని సూచించారు. అదేవిధంగా చేపల వేటకు వెళ్లకూడదని, ఈతకు కూడా వెళ్లకూడదని కాలువలు లేదా రోడ్ల నీళ్లు పారుతూ ఉంటే వెళ్లకూడదని వేడి చేసిన నీటిని త్రాగాలని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది.

### మాచారెడ్డి మండలం వివిధ అధికారులతో

## సమీక్ష నిర్వహించిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) :** మాచారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో మాచారెడ్డి మండలానికి సంబంధించిన ఆరోగ్య శాఖ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సూపర్వైసర్లు, వ్యవసాయ శాఖ ఏవో, ఏఈఓ లు, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ వార్డెన్లు, ఉపాధి హామీ పథకం ఏపీవో, టి ఏ, ఎఫ్ ఏ లు, ఎంపీ ఓ మరియు పంచాయతీ కార్యదర్శులు, విద్యా శాఖ ఎంఈఓ, ఎంపీపీ లు, పశు సంవర్ధక శాఖ డాక్టర్లు, పంచాయతీ రాజ్, విద్యుత్, రోడ్డు భవనాల శాఖ, హౌసింగ్ శాఖ ల ఏఇ లు, అటవీ శాఖ, పోలీస్ ఇన్స్పెక్టర్, ఫిషరీ ఫీల్డ్ అసిస్టెంట్, ఇందిర క్రాంతి పథకం ఏఎన్ఎం, సీసీ లు, మండల రెవెన్యూ అధికారి, ఆర్ ఐ, సర్వేయర్ లు, ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈయన వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిజంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్ప వరద



**నిజాంసాగర్ ఆగస్టు 13 (జనంసాక్షి) :** ఇటీవల ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షానికి నిజం సాగర్ ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అది ,కారులు తెలిపారు. బుధవా రం సాయంత్రానికి ప్రాజెక్టులోకి 1600 క్యూసెక్కుల వరద నీరు ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరిందన్నారు. ప్రాజెక్టు లొ నీటిమట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1393.15 అడుగులు ఉందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 17 టీఎంసీలు కాగా ప్రస్తుతం5.637. టీఎంసీలో నీరు నిలువ ఉందని తెలిపారు.

# పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) :** పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడలోని సుభాష్ నగర్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల గడప పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడరు. లబ్ధిదారులకు చీర సారెను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చాల ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటికే బేస్ మెంట్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు చీర సారెను అందజేసిన ప్రభుత్వ విప్ ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సమయంలో మీ ఇంటికి వచ్చి ఒక తోబుట్టువులే చీర సారె ఇస్తానని చెప్పానని అందుకు అనుగుణంగా నేడు వాటిని అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు. ఇప్పటకి బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వాటికి రూ లక్ష బిల్లు వచ్చింది. మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్ , సహకార సంఘం డైరెక్టర్ తోటరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, చిలుక రమేష్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీధర్ లతో పాటు పరువురు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 చూసా ఏవండీ (జనంసాక్షి) :** రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో విఆర్కె జూనియర్ కళాశాలలో ప్రపంచ అవయవదాన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూరాలిజిస్ట్ డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అవయవ దానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు దీనిపైన పూర్తి అవగాహన పెంపొందించుకొని అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అవయవ దానం పైన అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అవయవాలు కావాల్సిన వారి సంఖ్య పెరిగిపోవడం చాలా బాధాకరమని అవయవదానం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో చాల తక్కువగా ఉందని అన్నారు. దీనిపైన మరింతగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అవయవ దానం చేసిన వారి కుటుంబాలను ప్రభుత్వం గౌరవించి ఆర్థికంగా సహకారాన్ని అందజేస్తే మరింత మంది అవయవదానం చేయడానికి ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్, కార్యదర్శి సబ్బని కృష్ణహరి,కోశాధికారి వెంకటరమణ,,రోటెరీయన్స్ సుధాకర్,సంతోష్,నవీన్, ప్రిన్సిపాల్ శంకర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనే లక్ష్యంగా నశా ముక్త్ భారత్ అభియాన్ మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నశా ముక్త్ యాంటీ సోల్జర్ ప్రతిజ్ఞ జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక సామూహిక ప్రతిజ్ఞ. చేశారు. జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర నషా ముక్త్ భారత్ అభియాన్ 2025 లో భాగంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర, హాజరై, అధికారులు మరియు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర అండ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తోందని అన్నారు.. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగింది అని అన్నారు. జిల్లా పరిధిలో మాదకద్రవ్యాల సరఫరా, దుర్వినియోగంపై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయి నిఘా ఉంచుతోందని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా, సాగు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అవసరమైతే పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.. మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం అందరం కలసి పనిచేయాలని పిలుపునిస్తూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు టైబెల్టులు వితరణ చేసిన మాజీ సర్పంచ్




నాగిరెడ్డిపేట,ఆగస్టు13 (జనంసాక్షి): మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలోని 87మంది విద్యార్థులకు బుధవారం గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు టైబెల్టులను వితరణ చేసినారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి క్రమశిక్షణతో కూడిన విద్యను ఆటలు పాటలు నేర్చుకొని అన్ని రంగాల్లో రాణిస్తూ పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ,పంచాయతీ కార్యదర్శి శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మాగౌడ్,మాజీ ఎంపీటీసీ రమావత్ దేవిసింగ్,తాండూర్ సొసైటీ వైస్ చైర్మన్ మిద్దె బాబురావు,పాఠశాల మాజీ చైర్మన్లు జోడు సురేందర్,మిద్దె బాలరాజ్,పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,రాకేష్,రియాజ్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్లూర్ యెల్లారెడ్డి చెరువును సందర్శించిన జిల్లా ఎస్పీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (జనం సాక్షి)**వాతావరణ శాఖ ద్వారా 3-4 రోజులు భారీ వర్షాలు కురిసే హెచ్చరికలు ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో వర్షాలతో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 కాల్ చేసి సహాయం పొందవచ్చని 24/7 పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలని,జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం తీసుకోవాలిసిన చర్యలు, వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా స్టాపర్స్ పెట్టి ప్రజల రాకపోకలను నిలుపుదల చేయాలని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో ముందస్తుగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు. నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్తింగ్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విద్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరద ఉధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. ఎవరైనా సమస్యలో లేదా ఇబ్బందుల్లో ఉంటే డయల్ 100 లేదా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని జిల్లా ఎస్పి తెలిపారు.

# వన మహోత్సవంలో ప్రతి మహిళ భాగస్వామురాలు కావాలి




**గోదావరిఖని, జనంసాక్షి** :వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వామురాలు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళలతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో వాటిని నాటడం , సంరక్షణా పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని అన్నారు. స్వశక్తి మహిళలను వివిధ వ్యాపారాలలో భాగస్వాములను చేసి కోటీశ్వరులను చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకొని అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలను చైతన్య పరిచి వారికి సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్ టి సి బస్సులు , సోలార్ ప్లాంట్లు , పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడం జరుగుతున్నదని అన్నారు. రామగుండంలోనూ త్వరలో ఈ తరహా యూనిట్లు ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గా%శీ%లో మహిళల ఉపాధి కోసమే రూ 2.00 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనపై ఆశక్తి ఉన్న స్వశక్తి మహిళలు ముందుకు రావాలని అన్నారు. రామగుండం నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో తవ్వకాలతో కొంచెం ఇబ్బందులు ఎదురవుతే సర్దుకొని సహకరించాలని అన్నారు. సాధ్యమైన%శీ%త త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహిళలను తమ ప్రభుత్వం మహా లక్ష్మీగా గౌరవిస్తూ ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నదని అన్నారు. ఒక్క గోదావరిఖని ఆర్ టి సి డిపో బస్సుల్లోనే ఏడాదిలో 3.5 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఇందిరా నగర్ , ఇందిరమ్మ కాలనీ , పి కె రామయ్య క్యాంప్ తదితర అన్ని మురికివాడల్లో సకల వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు . భవిష్యత్తులో సప్తగిరి కాలనీ ముంపు కు గురి కాకుండా వరద కాలువ నిర్మించడం తో భవనాల నిర్మాణం పెరిగి అందమైన కాలనీగా రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందజేయడం జరిగిందని అన్నారు . రూ 10 .00 కోట్ల అంచనా వ్యయంతో డబల్ బెడ్ రూమ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ఎసి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థకు 4, 80, 000 మొక్కలు నాటాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1, 92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు . రామగుండం నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న నర్సరీ లతో పాటు యాభయ్ వేల మొక్కలు హెచ్ ఎం డి ఎ నర్సరీ ల నుండి తెప్పించడం జరిగిందని అన్నారు . గృహస్థులకు నచ్చిన మొక్కలను ఇవ్వడంతో పాటు మెప్మా ఆర్ పి లు రిజిస్టర్ లో నమోదు చేసుకొని మొక్క పెరుగుతున్న తీరును కూడా రికార్డు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , వన మహోత్సవం డి ఇ ఇ షాభాజ్ , ఎ ఇ తేజస్విని , జూనియర్ అసిస్టెంట్ సాయి , మెప్మా టి ఎం సి మౌనిక తో పాటు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు. అనంతరం మల్కాపూర్ శివారు లోని డంపింగ్ యార్డ్ లో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 83.00 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, క%శీ%పోస్ట్ షెడ్ నిర్మాణ పనులకు శిలా ఫలకం ఆవిష్కరించి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ఎసి ) జె. అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# ఊరంతా ఏకమయ్యారు మద్యపానం నిర్మూలించారు

## ఆదర్శంగా నిరుస్తున్న మల్లూరు గ్రామం



**నిజాంసాగర్ ఆగస్టు 13 (జనంసాక్షి)** నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో పూర్తిగా మద్యపానం నిర్మూలించి ఆదర్శంగా నిలుస్తున్నారు. గత కొన్ని కొన్ని నెలలు గా గ్రామంలో ని బెల్ట్ షాప్ ని తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని ఉద్దేశంతో గ్రామస్తులంతా ఏకతాటిపై చర్చించి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. గ్రామంలోని కొందరు వ్యక్తులు ఉదయం నుండి మద్యపానం సేవించి రోడ్లపై అడ్డదిడ్డంగా తిరుగుతూ దారిన వెంట వెళ్లేవారికి ఇబ్బంది కలిగిస్తుండడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.

# హెూమ్ కంపోస్టింగ్ అంశాలపై వ్యాసరచన పోటీలు




**గోదావరిఖని, జనంసాక్షి :**వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో బుధ వారం సప్తగిరి కాలనీ లోని మహాత్మా జ్యోతిబా పూలే పాటశాల ( బాలురు ) విద్యార్థు లకు ప్లాస్టిక్ నిషేధం , తడి చెత్త -పొడి చెత్త -హానికర చెత్త వేరు చేయడం , హెూమ్ కంపోస్టింగ్ అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఆగస్టు 15 న నగర పాలక సంస్థ కార్యాలయంలో బహుమతులు అందజే యనున్నారు. ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా కళాశాల ప్రిన్సిపల్ శిరీష , వార్డు అధికారి అనూష , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య దుర్వినియోగం వాటి దుష్ప్రభావాల గురించి అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు13 (జనం సాక్షి)**మహిళలు, పిల్లలు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మారక ద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాలగురించి, సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో, సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తుంది. ప్రధానంగా ఈ ప్రచారం యొక్క ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆగష్టు 13తో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా బుధవారం ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కాలేజీ కామారెడ్డి లో సాముహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ భవిష్యత్ లో సక్రమమైన దారిలో నిర్మిచుకోవాలని సూచించారు. అదే విధంగా చాలా మంది యువకులు మాధక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మన తెలంగాణ ప్రభుత్వం మాధక ద్రవ్యాలను వినియోగం కట్టడి చేయడం కొసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా జిల్లాలో మాధక ద్రవ్యాలను వినియోగం తగ్గించడానికి జిల్లా సంక్షేమ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్, జిల్లా సంక్షేమ ఆధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంత రావు, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకకు ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

## ఘనంగా హర్ గర్ తిరంగ



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 13 (జనంసాక్షి) :**బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హర్ గర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా కమాన్పూర్ మండల కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో జాతీయ జెండాలను కమాన్పూర్ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. జాతీయ భావాన్ని ఐకమత్యానికి ప్రతి కదా ఆపరేషన్ సింధూర్ సైనికుల విజయానికి ప్రతీకగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్, సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, దండే లక్ష్మీనారాయణ జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పెద్దపల్లి శ్యామ్ పంతకాని విశ్వతేజ, కొమ్ము శ్రీనివాస్, మోర ప్రశాంత్, మండల సంతోష్, జంగ పెల్లి అభి, జంగపల్లి సారయ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నిజం సాగర్ ఆగస్టు 13 (జనంసాక్షి):** రానున్న నాలుగు రోజుల్లో రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా పాలన అధికారి సూచనల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పరవేక్షించి నివేదికను పంపించాలని సూచించారు. మండల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఈ నాలుగు రోజులు బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తాసిల్దార్ బిక్షపతి, ఎస్సై శివ కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ కుమార్, విద్యాశాఖ అధికారి తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సాంగ్ శిక్షణ తరగతులు



**సదాశివ నగర్ ఆగస్టు 13( జనంసాక్షి) :** భారతీయ కిసాన్ సంగ్ సదాశివనగర్ మండల శిక్షణ తరగతులు ఈరోజు 13. 8.25 రోజున కుప్రియల్ బాణాల రెడ్డి ఫంక్షన్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలు అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొనడం జరిగింది. 120 మంది మండలం గ్రామాల సభ్యులు పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమానికి సభా అధ్యక్షత మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి నిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పైడి విట్టల్ రెడ్డి ,రాష్ట్ర విద్యుత్ ప్రముఖ శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందరావు, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి శంకర్రావు,మండల కార్యదర్శి మార నారాయణరెడ్డి, జోనల్ అధ్యక్షుడు లొంక వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# రానున్న భారీ వర్షాలు.. 72 గంటలు హై అలర్ట్

- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
- అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి




**గోదావరిఖని, (జనంసాక) :** రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ , పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి.స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆంబి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

# అవయవ దానం ఒక ప్రాణదానం




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 13 (జనంసాక్షి) :** బుధవారం రోజున అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రసంగించిన వైద్యులు, ఆరోగ్య చర్చఅంశాలు.. మెదడు మరణం (బ్రెయిన్ డెత్) అర్థం చేసుకోవడం, మెదడు మరణం నిర్ధారణకు శరీర క్రియావిధానం, పరీక్షలు, అవయవాలను సేకరించే విధానం (ఆర్గాన్ రేటరీవల్ ) ఎవరు అవయవ దాత (ఆర్గాన్ డోనార్) కావచ్చు అవయవ దానం ద్వారా ఎన్నో ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు.మన దేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది అవయవాల కొరత కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఒక దాత ఒక్కసారి చేసిన అవయవ దానం ద్వారా 8 మందికి ప్రాణం పోసి, 50 మందికి పైగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చు అని తెలిపారు. మరణానంతరం కంటి, గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు వంటి అవయవాలను అవసరమున్న రోగులకు దానం చేయవచ్చు అని, అవయవ దానానికి ముందుగా మీ కుటుంబ సభ్యులకు తెలియజేయడం, అవయవ దానం ఫారమ్ నింపడం, దాత కార్డు పొందడం అత్యంత ముఖ్యం అన్నారు. మరణానంతరం మన శరీరం మట్టి అవుతుంది కానీ అవయవ దానం చేస్తే మరొకరికి జీవం అవుతుంది అని ఈ సందర్భంగా పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అవయవ దానం చేయాలని, ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శరత్ పుట్ట సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డాక్టర్ రవిచంద్ సిదాచారి సీనియర్ కన్సల్టెంట్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్, డాక్టర్ వేముల పరమేశ్వర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డాక్టర్ యజ్ఞమునేష్ కన్సల్టెంట్ న్యూరో క్రిటికల్ యూనిట్,డాక్టర్ సునీల్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్, ఇతర అపోలోరీచ్ వైద్య బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైద్య బృందానికి, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అపోలో రీచ్ హాస్పిటల్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, అపోలో హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ గడ్డం ప్రశాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## ఫెడరల్ క్యాస్ట్రో స్ఫూర్తితో సామ్రాజ్యవాదం, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే నిజమైన నివాళి




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనంసాక్షి) :** ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు, క్యూబా సోషలిస్ట్ వ్యవస్థ నిర్మాత ఫెడరల్ క్యాస్ట్రో 79వ జయంతి సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా తన సామ్రాజ్య వాదాన్ని నిలబెట్టుకోవడం కోసం ఈరోజు ప్రపంచంలోని అన్ని దేశాలలో పన్నులను పెంచుతూ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నం ఇప్పుడే మొదలైంది కాదు అని ప్రపంచంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కాకుండా అడుగడుగునా పెట్టుబడిదారీ విధానాలను మల్లర్పటానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా వాటికి వ్యతిరేకంగా ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు ఫెడరల్ క్యాస్ట్రో తన సహచరుడైన చేగువేరా తో కలిసి అనేక దేశాల్లో పర్యటించి కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేయటంతో పాటు క్యూబా లో సోస్లిస్ట్ వ్యవస్థను నిర్మించారని, తన దేశానికి సమీపంలో ఉన్న క్యూబా లో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణాన్ని తట్టుకోలేని అమెరికా పెట్టుబడుతారు వ్యవస్థ పెట్రోల్ కాస్ట్రోను హతమార్చడానికి అనేక ప్రయత్నాలు చేశారని అయినా వాటిని తట్టుకొని క్యాస్ట్రో సోస్లిస్ట్ వ్యవస్థను నిలబెట్టి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని. మరణానంతరం కూడా క్యూబా లో సోస్లిస్ట్ వ్యవస్థను కూల్చటానికి అమెరికా తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను విధిస్తూ ఎటువంటి సహకారాన్ని ఇతర దేశాల నుంచి అందకుండా కట్టడి చేస్తున్నారని దీన్ని ఎదిరించి సోస్లిస్టు అభిమానులు కార్మిక వర్గం క్యూబాను ఆదుకోవటానికి ముందుకు రావాలని సోస్లిస్టు వ్యవస్థను కాలనీ అప్పుడే స్ఫూర్తిని కొనసాగించిన వారమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, విగ్నేష్, నాయకులు అనిత, రాజు, చక్రి పాల్గొన్నారు.

# ఒక్కరి కోసం అందరు.. అందరి కోసం ఒక్కరు

## మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



**రాయికల్ ఆగస్టు 13(జనం సాక్షి )**మనమంతా ఐక్యంగా ఉండి సమస్యలు ఎదురైనప్పుడు ఒక్కరి కోసం అందరు...అందరి కోసం ఒక్కరుగా కలిసికట్టుగా ముందుకు సాగాలమాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం కార్యక్రమం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ హాజరై 2025 -27 సంవత్సర నూతన అధ్యక్షులుగా భోగ రాజేశం,ఉపాధ్యక్షుడిగా దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య లచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు.సంఘ సభ్యులను సమన్వయం చేసుకునేందుకు సంఘంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని సభ్యులకు సమాచారం అందిస్తూ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలపాలని సూచించారు.మనందరం ఐక్యంగా ఉంటే భవిష్యత్తులో సంఘ అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు పొందేందుకు తోడ్పడుతుందన్నారు.సంఘం ఎన్నికలు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం మాత్రమేనని తదనంతరం అందరం కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదగాలన్నారు.విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం,విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు భోగ రాజేశం మాట్లాడుతూ సంఘ సభ్యులు సహకారంతో పద్మశాలి సేవా సంఘ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్రశేఖర్,మాజీ కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ మాజీ ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ,మాజీ ప్రధాన కార్యదర్శి కోశాధికారి సిరిపురం రఘు,ఫోపా అధ్యక్షులు ఎలిగేటి రాజ్ కిషోర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి అనుమండ్ల తేజ,పోప సభ్యులు దాసరి రామస్వామి,గాజంగి రాజేశం, సింగని రాందాస్,సామల్ల గంగాధర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరిస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

## సీఐటీయూ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 13 (జనంసాక్షి)** : సింగరేణిలో కార్మికుల హామీలను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్యం సంఘం ఐఎన్టీయూసీ విస్మరించాయని సీఐటీయూ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందని, కార్మిక సంఘాలలోని పెద్ద నాయకత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ, గుర్తింపు సంఘముపై ప్రాతినిధ్య సంఘము, ప్రాతినిధ్య సంఘంపై గుర్తింపు సంఘము ఒకరిపై ఒకరు రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందన్నారు. ఈ రెండు సంఘాలు రాజకీయ జోక్యంతోనే పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు కార్మికులను నయవంచనకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిచో సిఐటియుగా రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఉద్యమాలు చేసి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కొరకు కార్మికులందరికీ ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని కార్మికుల తరఫున ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులకు ఇచ్చిన హామీలను మరిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకుండా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, బీస రాంప్రసాద్, నరసింహ, భూమయ్య, లక్ష్మీరాజం, సాంబరావు, సారంగం, వినేష్, శ్రవణ్, వినయ్ రాజ్, జగదీష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే




**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 13 జనం సాక్షి...**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు డాన్స్ సాంగ్స్‌తో కార్యక్రమాన్ని అలరించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ హాజరైనారు.విద్యార్థులను ఉద్దేశించి స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.విద్యార్థి కష్టపడి చదువుకొని ఒక ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే సమాజంలో మంచి గౌరవం,మర్యాదలు వస్తాయన్నారు.ప్రతి ఒక్కరు కష్టపడి చదివి కళాశాలకు,నాగిరెడ్డిపేట్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం గోలిలింగాల గ్రామ మాజీ సర్పంచ్ బిట్ల మురళి మరియు జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకట్రామిరెడ్డిలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఫస్ట్ వచ్చినవారికి ఐదువేల రూపాయలు నగదును బహుమతిగా అందజేయడం జరుగుతుందన్నారు.అలాగే చీనూర్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మురళి గౌడ్ సైతం కళాశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి 3000 రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి 2500 రూపాయలు నగదును అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల బృందం పలువురిని శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్,ఎస్సై భార్గవ్ గౌడ్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి,గోలిలింగాల గ్రామ మాజీ సర్పంచ్ బిట్ల మురళి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మురళి గౌడ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలి

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనం సాక్షి) :**పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం లోని ఐడీఓసీ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని పలు ఆర్వోబీలు, ఇతర రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తో కలిసి రైల్వే, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, ఇతర శాఖల అధికా రులు కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలోనే స్టేట్ ఫైనాన్స్ మినిస్టర్ను కలుస్తానని తెలిపారు. నగర శివారులోని మాధవనగర్, అర్సపల్లి, అడవి మామిడిపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. కోట్లల్లో నిధులు రావాల్సి ఉందన్నారు. ప్రధానంగా మాధవనగర్కు సంబంధించి రూ.3 కోట్లు, రివైజ్డ్ నిధులు రూ.8.5కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. అర్సపల్లి ల్యాండ్ కు సంబంధించి సుమారు రూ.10 కోట్లు హోల్డ్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి వారం రోజుల్లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని కలుస్తానని పేర్కొన్నారు.

# గ్రామపంచాయితీ భవన ప్రారంభోత్సవం



**శంకరపట్నం ఆగస్టు13 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుదవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు ఆలయ కమిటీ చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి కమలాకర్ రెడ్డి, హుజురాబాద్ ఎఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల గాజుల వేడుకలు

**మేడిపల్లి,ఆగస్టు 13 (జనంసాక్షి):** ఒక ఊరి లో పుట్టి, పెరిగి, విద్య బుద్దులు అశ్వదించి మెట్టినింటికి వెళ్ళాక అక్కడ ఎన్ని పనులతో నిత్యం బిజీ జీవితం గడపడం ఆడిబిడ్డల జీవితాల్లో నిత్య సాధారణం అయిపోతున్న ఈరోజుల్లో, ఎక్కడో పుట్టి, మెట్టినింటికి అడుగుపెట్టిన ఆడపడుచులు ఇరుగు పొరు గు లు అందరు కలిసి ఒక ఇంటి బిడ్డల్ల కలి సి పోయి ఫ్రెండ్స్ ల ఏర్పడి ఫ్రెండ్స్ గాజుల వేడుకలు నిర్వహించడం నిజంగా అభినం దించదగ్గ విషయమే,భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామంలో పోచమ్మ వాడకట్టు కు చెందిన మహిళలు గాజుల వేడుకల కార్యక్రమం నిర్వహించి స్నేహ భావాన్ని చాటిచెప్పారు. నిజంగా ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి, పెళ్ళి అనే రెండక్షరాలతో మెట్టినురిలో అడుగుపెట్టి ఫ్రెం డ్స్ గా ఏర్పడి అక్క చెల్లెలా కలిసిమెలసి ఉండి ఒక్కరి సదాకా బాధాకల్లో తోడుంటూ నిత్యం పనులతో బిజీ ఉండే మహిళలు ఫ్రెండ్స్ వేడుకలతో మండల వ్యాప్తంగా పేరు గాంచారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం



**శంకరపట్నం ఆగస్టు13 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆము దాలపల్లి గ్రామానికి చెందిన సౌమ్య పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మండల వైద్యాధికారి డా॥శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సౌమ్య కు సాధారణ ప్రసవం నిర్వహించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు 8 మందికి డెలివరీలు చేశారు. ప్రభుత్వ ఆసు పత్రుల్లో ప్రసవాలను ఎక్కువ సంఖ్యలో చేసి ప్రజలకు లక్ష రూపా యలను ఖర్చును తగ్గించి ప్రభుత్వ ఆసుప త్రులపై ప్రజలకు నమ్మకాన్ని కలగజేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం చేపడుతున్నారు. అందులో భాగంగా జిల్లా ఆస్పత్రులతోపాటు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ప్రసవాలు జరిగేలా చర్యలు చేపడుతున్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో డా. శ్రావణ్ కుమార్ బాధ్యతలు చేపట్టినప్పటినుండి రోగులకు అన్ని రకాల వైద్య సదుపాయాలతో పాటు ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. వేల రూపాయలు ధారబోసి జిల్లా కేంద్రాల్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగే వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో సైతం వైద్యమందేలా ప్రత్యేక చొరవ చూపుతుండడంతో ప్రజల మన్ననలు చూరగొంటున్నారు. ఈ డెలి వరీలో డా.శ్రావణ్ తో పాటు డా.సురేష్ డా.మనో చిత్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 13 (జనం సాక్షి) :** రానున్న రెండు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జాగ్రత్తలు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన సమయాలలో చేపట్టే సహాయక చర్యలపై ప్రజలకు భరోసా కల్పించేలా ఆయా వార్డులలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. వరద నీటి కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉండాలని, అవసరమైన ఔషధ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. భారీ వర్షాలు, పిడుగుపాటు వల్ల మూగజీవాలకు సైతం ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నందున, ఈ విషయం రైతులను, పశువుల పెంపకందార్లను అప్రమత్తం చేయాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.






# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### 24/7అందుబాటులో..వివిధ శాఖల అధికారులు

### కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగష్టు 13 (జనంసాక్షి):** రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుసా _యని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నెల 13 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరద లతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసు కుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ కార్యాలయాల్లో, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని సహించేది లేదు..

- కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం..
- బకాయిల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయకుండా ఏఐటియుసి పై విమర్శలు చేయడం ఐఎన్టీయుసి విధానం..
- ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని, యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని అరికట్టకుంటె సహించేది లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం గోదావరిఖని లో జరిగిన యూనియన్ సెంట్రల్ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి ఒక వైపు కృషి చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెందిన సొమ్మును ఇష్టానుసారంగా వాడుకుంటూ దారాదత్తం చేస్తుందని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం రాజకీయ జోక్యం వల్ల సింగరేణి కి 19వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, చెల్లించాలని ఏఐటియుసి అనేక పోరాటాలు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి బకాయిలు బిఆర్ఎస్ ప్రభుత్వం వాడుకొని దుర్వినియోగం చేసిందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీత రాజకీయ జోక్యం వల్ల నేడు సింగరేణి కి బొగ్గు, విద్యుత్తు వాడుకొని దాదాపు 34 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని వారు పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తూ సింగరేణి కి తీరని నష్టం చేస్తుందని వారు విమర్శించారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా గెలిచిన ఏఐటియుసి సమస్యల పరిష్కారం లో వైఫల్యం చెందిందని ఆరోపిస్తున్న తోటి ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయుసి సింగరేణి కి రావాల్సిన వేల కోట్ల రూపాయలు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎందుకు ఇప్పించడం లేదని వారు ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలుగా సింగరేణి లో జరగని స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రెండు సార్లు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని, అందులో కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని కానీ అమలు కోసం సర్క్యులర్ లు జారీ చేయకుండా యాజమాన్యం తో ఐఎన్టీయుసి కుమ్మక్కై అడ్డుకుంటూ ఏఐటియుసి ని బద్నాం చేస్తుందని వారు ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికేనా స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన సమస్యల పై వెంటనే సర్క్యులర్ లు జారీ చేయాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో రాజకీయ జోక్యం లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే సింగరేణి వ్యాప్తంగా సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మిర్యాల రంగయ్య, ఎల్ ప్రకాష్, వై.వి.రావు, మడ్డి ఎల్లాగౌడ్, ముస్కె సమ్మయ్య, వీరభద్రం, అన్ని ఏరియాల కేంద్ర నాయకులు, బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

